# సీమ కరవుకు శాశ్వత పరిష్కారం

- సీఎం చంద్రబాబు చొరవతో సీమ ప్రాజెక్టుల్లో జలకళ
- రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు
- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 07 మార్చి 2026 పేజీలు : 04


**అనంతపురం, మార్చి 6, (ప్రభాత వార్త బ్యూరో)**

శతాబ్దాల రాయలసీమ కరవుకు శాశ్వత పరిష్కారం చూపుతున్న దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కొనియాడారు. శాసన సభలో శుక్రవారం ద్రవ్య వినిమయ బిల్లుపై ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ, అభివృద్ధిలో గొప్పగా విరాజుల్లుతోందన్నా రు. బడుగుల సంక్షేమం కోసం ఏటా బడ్జెట్లో సుమారు రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ముఖ్యంగా ఎటువంటి తోడులేని, పని చేయలేని స్థితిలో బతుకుతున్న అభాగ్యులకు పాలకులు చేయూతనిచ్చి ఆదుకోవాలని విధురనీతి చెబుతోందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఉన్న 63లక్షలమంది నిరుపేదలను ప్రతినెల పింఛన్‌తో ప్రభుత్వం ఆదుకుంతోందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత ఎక్కువ డబ్బులు పెన్షన్ రూపంలో నిరుపేదలకు పంచుతుండటాన్ని ప్రభుత్వం ఓ బాధ్యతగా చేపట్టిందన్నారు. ఒకటవ తేదీ గ్రామాల్లో పింఛన్ పంపిణీకి వెళ్లినప్పుడు అనేక మంది చంద్రబాబును తమ కుటుంబ పెద్దలా, ఒక దేవుడిలా కొలుస్తున్నారన్నారు. అందులో తాము భాగస్వాములైనందుకు ఎంతో ఆనందిస్తుంటామన్నారు. కదలలేని స్థితిలో



ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

మంచానికే పరిమితమైన వారు నెలకు రూ.15,000 పెన్షన్ తీసుకుంటూ తమ ఆరోగ్య సంరక్షణతోపాటు కుటుంబ పోషణ, పిల్లల చదువుకు చేయూతగా నిలుస్తున్నార న్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా రైతు కుటుంబాలకు ఏటారూ.20వేలు పెట్టుబడి రాయితీ కింద మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తల్లికివందనం పథకము ద్వారా ప్రతి పేద విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక చేయూత అందిస్తుండటం సంతోషించతగ్గ పరిణామన్నారు. దీనివల్ల చాలా కుటుంబాల్లో పిల్లలు మధ్యలో చదువు ఆగిపోకుండా కొనసాగించడానికి దోహదపడుతుందన్నారు. ఏడాదికి ప్రతి పేద కుటుంబానికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం, స్త్రీ శక్తి ద్వారా బాలికలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో కొనసాగుతున్నా, వీటన్నింటినీ పేదలకు కల్పిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, అంకితభావం, బాధ్యతను తెలియజేస్తోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు అందించడంలో చంద్రబాబు ప్రభుత్వం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 2014 19 మధ్య సుమారు రూ.65 వేల కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు చేశారని వివరించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాయలసీమలో అనేక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నా యన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను విస్తరించడం ద్వారా నేడు 50 టీఎంసీల నీటిని సీమ జిల్లాలకు తరలించడం గొప్ప విషయమన్నారు. కేవలం వర్షాధారంపై ఆధారపడ్డ ప్రాంతాల్లో అనేక సాగునీటి వనరులు ఎండాకాలంలో కూడా నీటితో కళకళలాడుతుండటం సీమ జిల్లాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.






## సమిష్టిగా పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయండి

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### మాత శిశు మరణాలను అరికట్టండి జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



సమావేశంలో పాల్గొన్న ఎంపీ,జెడ్పి చైర్మన్,కలెక్టర్

**అనంతపురం సిటీ , మార్చి 06 ప్రభాతవార్త**

జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని డిపిఆర్సీ సమావేశ మందిరంలో దిశా జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని శుక్రవారం అనంతపురం ఎంపీఅంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జెడ్పీసీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుని జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలపాలని సూచించారు ఇటీవల సీఎం నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన సమావేశంలో జిల్లా పనితీరు బాగుందని, జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారన్నారు. మన్ కి బాత్ లో కూడా దేశ ప్రధాని జిల్లా రైతులు, శ్రమజీవుల గురించి మాట్లాడి అభినందించారన్నారు. అన్ని కేంద్ర పథకాల అమలులో పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా ఉన్నాయని, వాటి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పాఠశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. 108 వాహనాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, కొన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో విస్తృత సేవలు అందిస్తున్న ఆర్డీటీకి ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ దిశా సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.నిబంధనల ప్రకారం అర్హత ఉంటే గ్రామాల్లో పిహెచ్సి ఏర్పాటుకు అవకాశం ఉంటే సంబంధిత అధికారులు తెలియజేయాలన్నారు. 108 వాహనాలు రావడం ఆలస్యం అవుతోందని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, సమయానికి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని, పూర్తి వివరాలతో సమావేశానికి రావాలని 108 జిల్లా కోఆర్డినేటర్ ని ఆదేశించారు.అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రి అభిరుద్ది నిధులు సకాలంలో రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకురాగా డీఏ హెచ్ఓ సరైనా సమాధానం ఇవ్వకపోవడంతో ఇరువురి మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందని పూర్తి సమాచారంతో రెండో రోజుల్లో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సూర్య, చంద్రప్రభ వాహనంపై శ్రీవారు

**కదిరి, మార్చి 6 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు సూర్య, చంద్ర ప్రభ వాహనాలపై విహరించారు. శుక్రవారం ఉదయం సూర్య ప్రభ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. సంధ్య సమయంలో చంద్రప్రభపై విహరించారు. పగటికి అధిపతి సూర్యుడు, రేయికి రాజుచంద్రుడు, రేయింబవళ్లూ కాలదీలాలని, వాటితోపాటు సమస్త విశ్వాసానికి తానే అధిపతి అని చాటిచెప్పే విధంగా శ్రీ లక్ష్మినరసింహుడు, సూర్య ప్రభ, చంద్రప్రభలపై దర్శనం ఇచ్చాడు. ఉదయం నిత్య పూజ హోమంనిర్వహించి విద్యుత్ దీపాలు, రంగురంగు పూలతో అలంకరించిన వాహనాలను అధిరోహించిన శ్రీవారిని దర్శించుకోవడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీవారి ఉత్సవానికి ముందు భాగంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోప్రధాన అర్చకులు, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సూర్య, చంద్రప్రభ వాహనాలపై దర్శనం ఇస్తున్న నరసింహుడు , సూర్య, చంద్రప్రభల కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు

**నేడు మోహిని ఉత్సవం :**

నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఉత్సవాన్ని చూడటానికి తండోప తండాలుగా భక్తులు తరలివస్తారు. స్వామివారి వెనుకభాగంలో ఉన్న వాలు జడ ఉత్సవ ప్రత్యేకం. కదిరి మల్లెలు ఈ ఉత్సవంలో గుమగుమలాడనున్నాయి.

## మహిళల రక్షణ మా బాధ్యత

### - మహిళా సాధికారత వారోత్సవాలలో ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు




మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సురానలు




ఉద్యోగాలు పొందిన మహిళను అబినందిస్తున్న ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు

**చెన్నేకొత్తపల్లి, మార్చి 6 ప్రభాతవార్త**

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల గ్రామంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సురానలు గ్రామ సభ ఏర్పాటు చేసి మహిళల హక్కులు రక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల పట్ల నేరాలు, మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వివరించారు. సోషల్ మీడియా రాకతో ప్రపంచం చాలా చిన్నది అయిపోయింది. ఆ సోషల్ మీడియాను చెడుకు వినియోగించి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ సూచించారు. అక్షరాస్యతతో ఉన్నత స్థాయి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్క ఆడపిల్ల బాగా చదువుకుని రాణించాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. పిల్లలు సెల్ ఫోన్ వాడకంలో చెడు మార్గాలను అనుసరిస్తుంటే తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడిన చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫోక్సో కేసు నమోదైతే వేరే శిక్ష తప్పదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. 70మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన న్యామద్దెలలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని ఎస్పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు న్యామద్దల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి, గ్రామంలో ఇంటింటికివెళ్లి మేమున్నాంఅంటూ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ భరోసా కల్పించారు. మహిళల భద్రతకోసమే మేము పనిచేస్తున్నామని అడిషనల్ ఎస్పీ అంకితాసురాన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు, అడిషనల్ ఎస్పీ, రామగిరి శ్రీధర్, ఎస్సై ్సలు ప్రదీప్, సత్యనారాయణ, రిజ్వాన్, రాజశేఖర్, గ్రామ పెద్దలు కిష్టప్ప మురళి గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు యువత పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్పీ

## చౌక దగా..! చేవ చూపని నిఘా..!

### - తనిఖీలు లెక్కచేయరు..తరలింపు ఆపరు..! - తక్కువ బియ్యం..తరుగుతో నష్టం..!

### - కార్డుకు కిలో చొప్పున మింగేస్తున్నారు - చౌక దగాతో సరిహద్దులు దాటుతున్న ఉచిత బియ్యం

**యాడికి(తాడిపత్రి), మార్చి6, ప్రభాతవార్త:**

చౌక దుకాణాల్లో తరుగు పేరుతో తక్కువ బియ్యం ఇస్తుండటంతో లబ్ధిదారులు కార్డుకు కిలోచొప్పున నష్టపోతున్నారు.లబ్ధిదారుల కళ్లముందే తూకపు యంత్రం మీద కిలోసంచి గాని, డబ్బా గాని అదనపు బరువు ఉంచి మోసంచేస్తున్నా ప్రశ్నించలేని పరిస్థితి నెలకొంది. తప్పుచేస్తున్న డీలర్లపై తనిఖీ అధికారులు అడపాదడపా జరిమానాలు విధిస్తున్నా తగ్గేదేలే అంటూ తరచూ తూకంలోమోసాలు చేస్తూనేఉన్నారు. క్రమం తప్పకుండా పర్యవేక్షించాల్సిన తనిఖీ అధికారులు సిబ్బంది కొరత,వారి పర్యవేక్షణ పరిధి ఎక్కువగా ఉండటంతో తూతూమంత్రపు తనిఖీలతో సరిపెట్టాల్సి వస్తోంది. దీంతో డీలర్లు ఆడిందేఆట..పాడిందే పాటగా చలామణి అవుతోంది. పేదలకు ప్రతి నెలా పంపిణీ జరిగే తీరు, బియ్యం నిల్వలను పరిశీలించాల్సిన తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు చౌక దుకాణాల వైపు కన్నెత్తి చూడటం మానేయడం, ఆ పని తమది కాదన్నట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. కొందరు డీలర్లు తరుగు పేరుతో తస్కరించిన బియ్యాన్ని చౌకదుకాణాల నుంచే నేరుగా నల్లబజారుకు తరలిస్తున్నారు.

**- శాఖల మధ్య సమన్వయం ఎండమావే..!**

రెవెన్యూ,పౌరసరఫరాలు, తూనికలుకొలతల శాఖల మధ్య సమన్వయం ఎండమావిగా మారడంతో ప్రజా పంపిణీ పారదర్శకంగా జరగడం లేదు. నిబంధనల ప్రకారం నెలలో ఒక్కోతహసీల్దారు 12చౌక దుకాణాలను, ఒక్కో ఆర్ఐ 10 దుకాణాలను తనిఖీలు చేయాల్సి ఉంటుంది. కానీ తహసీల్దార్లు,ఆర్ఐలు ఈ విషయాన్ని విస్మరించారని క్షేత్రస్థాయి పరిస్థితులే చెబుతున్నాయి. సీఎస్‌డీటీల కొరతకూడా వేదిస్తుండటంతో దుకాణాల్లోని తనిఖీలు అటకెక్కాయనేది కాదనలేని వాస్తవం. తూనికలు కొలతల శాఖ జరిమానాలు విధించి పక్కకు తప్పుకుంటుండగా ఇది మనకు సంబంధించిన విషయం కాదన్నట్లు రెవెన్యూ శాఖ వ్యవహరిస్తోంది.ఇలా శాఖల మధ్య సమన్వయం కొరవడటంతో అవినీతిని తూచేదెవరనే సందిగ్ధత లబ్ధిదారులను తొలిచేస్తోంది.

**- తక్కువ బియ్యం..తరుగుతో నష్టం**

రేషన్ దుకాణాలకు సరఫరా అయ్యే బియ్యం బస్తాల తూకంలోనే తకరారుందని, 50 కిలోలు ఉండాల్సిన బస్తాల్లో తరుగు కనిపిస్తోందని, బియ్యం మాయం ఎక్కడ జరుగుతోందనే దానిపై సంబంధిత ఉన్నతాధి కారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని లబ్ధిదారులు అంటున్నారు. తమకు బియ్యం సంచుల్లో వచ్చే నష్టాలను పూడ్చుకోవడాన్ని సాకుగా చూపి కొందరు డీలర్లు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారు. తాడిపత్రి, రాయలచెరువు, గుత్తి ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి నియోజకవర్గంలోని 207 చౌక దుకాణాలకు బియ్యం సరఫరా అవుతోంది. ఈ సరఫరా అయ్యే బియ్యం సంచుల్లోనే కిలో వరకు తరుగు వస్తుండటం తో అంత పెద్ద మొత్తంలో తక్కువగా వస్తున్న బియ్యంపై విచారణ చేపట్టాల్సి ఉంది. గోదాముల నుంచి డీలర్లకు, డీలర్ల నుంచి తమకు చేరేలోగా కార్డుకు కిలో నుంచి 2 కిలోల వరకు తక్కువ తూకం వస్తోందని లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు.

**- చౌక దగా..!**

నియోజకవర్గ వ్యాప్తంగా 87,119 రేషన్ కార్డులుండగా 2,68,448 మంది లబ్ధిదారులు 207 దుకాణాల నుంచి 'చౌక' లబ్ధి పొందుతున్నారు. ఈ పాస్‌యంత్రం, ఎలక్ట్రానిక్ తూకాలతో బియ్యం వేయాలంటే ముందుగా ఆయంత్రంపై డబ్బా ఉంచాలి. ఆ డబ్బాలోనే బియ్యం తూకం వేసి లబ్ధిదారుడికి ఇవ్వాలి. సాధారణంగా డబ్బాయంత్రంమీద ఉంచిబటన్ నొక్కాలి. అప్పుడే డబ్బా బరువు మాత్రమే తెలిసి పోయి, అందులో బియ్యంపోసిన తరువాత తమకు రావాల్సిన బియ్యం తూకంబేరీజు వేసుకునే అవకాశం లబ్దిదారులకు కులుగుతుంది. కానీ కొందరు డీలర్లు డబ్బాలో బియ్యంపోసిన తరువాతనే బటన్ నొక్కుతుండటంతో డబ్బా బరువు బియ్యం బరువులో కలిసిపోతుండటంతో 700 గ్రాముల నుంచి ఒక కిలో వరకు లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తోంది. ఒక్కో డీలరు పరిధిలో కనీసం 300 కార్డులుంటే 3క్వింటాళ్ల బియ్యం నొక్కేస్తున్నారని, వాటిని బ్లాక్ మార్కెట్‌కు తరలించి నెలకు సగటున రూ. 6వేలు గడిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ లెక్కన నియోజకవర్గ మొత్తం మీద సగటున 600 క్వింటాళ్ల నుంచి 900 క్వింటాళ్ల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ వంతున సగటున డీలర్ల నుంచే బ్లాక్‌మార్కెట్‌కు రూ. 18 లక్షల సరుకు చేరుతోందని వినికిడి.



గోదాము నుంచి తక్కువ తూకంతో వస్తున్న బియ్యం



యాడికి మండలంలోని ఓ చౌకదుకాణంలో డబ్బాకొలత

**- చేతులు తడపడం..చేతులు మార్చడం..!**

డీలర్ల మాయాజాలంతో కొంత..లబ్ధిదారులతో మరింత బియ్యాన్ని దళారుల ద్వారా సేకరించే వ్యాపారులు ఇటీవల పెరిగిపోతున్నారు.

ప్రభుత్వం సదాశయంతో పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యాన్ని కిలో రూ.20-22ల మధ్య ధరతో సేకరించి సరిహద్దులు దాటిస్తున్నారు. మధ్యలో దాడులు నిర్వహించే అవకాశం ఉన్న అధికారుల చేతులు తడపడం ద్వారా చేతులు మార్చే పిని సులభతరం చేసుకుంటున్నారు. ఆటోల్లో చౌక బియ్యం సేకరించే దళారులు ఈ నల్లబజారు వ్యాపారంతోనే రూ. లక్షల్లో వ్యాపారం చేసే స్థాయికి ఎదుగుతున్నారంటే ప్రజా పంపిణీ ఎంత అపహాస్యమవుతోందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు ప్రాంతాల నుంచి సేకరించే బియ్యాన్ని డోన్ మీదుగా సరిహద్దులు దాటిస్తుండటం విశేషం.

**- సమన్వయంలోనే సాధ్యం**

గోదాములనుంచి డీలర్లు, డీలర్లనుంచి వినియోగదారులమధ్య తరుగురూపంలో తగ్గిపోతున్న బియ్యంపైనా, నల్లబజారుకు అమ్ముకుంటున్న వినియోగదారులపైనా, ఉచితబియ్యంతో వ్యాపారంచేస్తున్న బ్లాక్ మార్కెట్ వ్యాపారులపైనా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో దృష్టిసారిస్తేనే పారదర్శక పంపిణీ సాధ్యమవుతుందని వినియోగదారుల సంఘాలు చెబుతున్నాయి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆ సంఘాల నాయకులు అంటున్నారు.

02ATP27_02ATP27.qxd 06-03-2026 PM 10:13 Page 1



## ఘనంగా తిప్పేరుద్ర స్వామి రథోత్సవం

బ్రహ్మసముద్రం మార్చి 6 ప్రభాతవార్త



తిప్పేరుద్ర స్వామి రథోత్సవ దృశ్యం

మండలంలోని ఎరాడికేరా గ్రామంలో వెలిసిన తిప్పేరుద్ర స్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు స్వామివారి ఉత్సవ మూర్తులను మేళ తాళాలతో ఊరేగింపుగా చేసినా అనంతరం ఉత్సవ మూర్తులను రథోత్సవంలో ఉంచి గ్రామ వీధుల వెంట రథోత్సవం స్వామివారి నామస్మరణతో రథోత్సవంలో నిర్వహించారు స్వామివారి రథోత్సవం ను పడమటి కోడి పల్లి ఏరాడికేరా గ్రామ ప్రజలు గజమాలతో రథోత్సవం ప్రత్యేక అలంకరణ చేశారు రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బ్రహ్మసముద్రం ఎస్సై సాయికుమార్ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## త్రోబాల్ విజేతలకు ఏపిటిఎఫ్ సన్మానం



త్రోబాల్ విజేతలను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ సంఘం సభ్యులు

డి.హిరెహాళ్ మార్చి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో విజేతలు, జిల్లాస్థాయి జట్టు లోని ఆటగాళ్లను సన్మానించినట్లు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక తెలుగు పాఠశాల ఆవరణలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు కే. ఎన్. పద్మశ్రీ, బి జాఫర్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్, సనోవర్ భాష, మండల ఏపీటీఎఫ్ సభ్యులు, తోటి ఉపాధ్యాయులతో కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. గత నెలలో విజయవాడ లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలకు, అనంతపురం జిల్లా జట్టులోని ఆడవాళ్ళైన డి. హిరేహాల్ మండల ఉపాధ్యాయునిలు హెచ్. సునీత, వి. సునీత లతోపాటు జిల్లా స్థాయిలో జరిగిన త్రోబాల్ పోటీలలో పాల్గొని విజేత జట్టులో ఆటగాళ్ళు ఎస్ గీత, కె. ఆర్.సునీత, ఈరాక్షి, వినీత, ఉదయశ్రీ, భాగ్యమ్మ, అనురాధ, రాజేశ్వరి, కేశమ్మ, కమలమ్మ, రమ్యశిల్ప, పి.డి.అనిత లను సన్మానించి మెమెంటో లతో సత్కరించడం జరిగిందని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు దేవరాజ్ నాయక్, గిరిజాపతి, బి.ఆర్. సురేష్, గంగాధర, రవీంద్రనాథ్, ప్రభాకర, గోవర్ధన, స్వామినాథరెడ్డి, మాధవి, లత, శ్రీదేవి, పార్వతి విజయశాంతి, చాముండేశ్వరి, సుబ్బలక్ష్మి, గీత, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటకు నిప్పు

హిందూపురం టౌన్ మార్చి 06 ప్రభాతవార్త



దగ్ధమైన మామిడి తోటను చూపుతున్న బాధితురాలు

హిందూపురం మండలం బాలంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన రైతు నారాయణమ్మ మామిడి తోటకు శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. గుర్తుతెలియని వ్యక్తులు చేసిన దుశ్చర్యకు రైతు నారాయణమ్మకు 10 లక్షలు పంట నష్టం జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణమ్మకు చెందిన 10 ఎకరాల పొలంలో మామిడి తోట వేశారు పంట కాయలు కాసి పంట చేతికి అందే సమయంలో ఇలా జరిగిందని నారాయణమ్మ తెలిపారు. ప్రస్తుతం మామిడి సీజన్ ప్రారంభమై పంట ఆశాజనకంగా ఉన్న తరుణంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పది లక్షల మేర నష్టం జరిగినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది పొడవున చేసిన కష్టం పెట్టిన పెట్టుబడి అంతా బూడిద పాలు అయిందని అన్నారు. ప్రభుత్వం పనులను ఆదుకోవాలని కోరారు.

## కనేకల్ రాంనగర్‌లో భక్తి శ్రద్ధలతో హోమాలు, ప్రత్యేక పూజలు

కనేకల్ మార్చి 6 ప్రభాతవార్త :

కనేకల్ పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో నూతనంగా వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి దేవస్థానంలో హోమాలు, ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హోమ కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాంనగర్ ప్రాంతం లో ఈ దేవస్థానం నిర్మాణం భక్తుల సహకారంతో పూర్తైందని తెలిపారు. భవిష్యత్తులో కూడా దేవస్థానంలో నిత్యపూజలు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పప్పు సెనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



పప్పు సెనగ కొనుగోలు కేంద్రంలో ప్రారంభిస్తున్న దృశ్యం

డి.హిరెహాళ్ మార్చి 6 ప్రభాతవార్త

అన్నదాతలను ఆర్థికంగా ఆదుకోవాలన్న సదుద్దేశంతోనే తమ కూటమి ప్రభుత్వం రైతు పంటకు మద్దతు ధర కల్పించి ఆదుకుంటుందని తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం గొడిసెల్లపల్లి రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి పప్పు సెనగను కొనుగోలుచేసి రైతుకు మద్దతు ధర కల్పించి మద్దతుగా నిలిచిందని కన్వీనర్ తెలిపారు. ప్రభుత్వం పప్పుశెనగకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 5875 లు కల్పించిందని రైతు పండిన పప్పు సనగ పంటను ఆర్ఎస్ కె ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయడం హర్షించదగ్గ విషయమని పప్పు సెనగ రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ కోరారు. మండల పరిధిలోని గొడిసెలపల్లి, ఎం. హనుమాపురం, పులకుర్తి, మల్లికేతి, దొడగట్ట, గ్రామ రైతులు పప్పు సెనగ కొనుగోలు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం తమకు అండగ నిలవడం సంతోషదాయకమని ఆనందం వ్యక్తం చేశారు. అన్నదాతలు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షుడు చిలకల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజనరెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలయ్య సౌజన్యంతో ఇఫ్తార్

### భారీగా హాజరైన ముస్లింలు

హిందూపురం మార్చి 6 ప్రభాతవార్త



ఇఫ్తార్ లో డా. సురేంద్ర, చైర్మన్ రమేష్

ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సౌజన్యంతో పట్టణం లోని ఆల్ హిలాల్ మైదానంలో పెద్ద ఎత్తున ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.



పాల్గొన్న టిడిపి నాయకులు, మత పెద్దలు

మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా తొలుత పండ్లు ఫలాలను వారు అందజేశారు. డాక్టర్ సురేంద్ర, చైర్మన్ రమేష్ లకు ముస్లిం మత పెద్దలు అరబ్ షేక్ వస్త్ర అలంకరణ చేశారు. ఆ తర్వాత నమాజ్ కార్యక్రమంలో వారు హాజరయ్యారు. తదుపరి పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లింలకుమాంసాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ పట్టణంలో జామియా మసీదు నిర్మాణానికి రెండు కోట్ల 50 లక్షల రూపాయలను విడుదల చేయించారని వివరించారు. కార్యక్రమంలో డిఎస్పి మహేష్, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు అంజనప్ప, దుర్గా నవీన్, దుర్గానారాయణస్వామి నాని,సతీష్, ఎర్రగడ్డ పవన్ కుమార్, అబుబకర్, ఫాజిల్, డైమండ్ బాబా, షఫీ, హిదాయత్, అమర్నాథ్, భాస్కర్, సిఐలు జనార్దన్, కరీం మొదలగు వారు పాల్గొన్నారు.

## 8వ తేదీన మంత్రి సవిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంవిజయవంతం చేయండి

### కూటమి నాయకుల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పెనుకొండ మార్చి6 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలో మార్చి 8 వ తేది ఆదివారం మంత్రి సవిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహిస్తున్నట్లు పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి అన్న క్యాంటీన్ కార్యాలయంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది యానిమేటర్లతో కూటమి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీరాములు, ఎన్డీఏ కూటమి నాయకులు,టిడిపి, జనసేన మహిళా నాయకులు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఈనెల 8తేదీ ఆదివారం సాయంత్రం 04 గంటలకు జూనియర్ కళాశాల మైదానంలో మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. మహిళలకు సమాజంలో సమాన హక్కులు మరియు గౌరవం కల్పించాల్సిన అవసరం. మహిళల విద్య, ఉపాధి మరియు ఆర్థిక స్వావలంబన పెంపొందించాల్సిన అవసరం. మహిళల సాధికారతతో కుటుంబం ,సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళల భద్రత, ఆరోగ్యం, మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందనీ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి నాయకత్వ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మార్చి 08న జరిగే మహిళా దినోత్సవ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీయే కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమ షెడ్యూల్ ను ప్రకటించారు. 8 వ తేది సాయంత్రం 04 గంటలకు అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో అందరూ చేరుకోవాలనీ, అక్కడ నూతనంగా మంత్రి సవితమ్మ బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తారు. అంబేద్కర్ సర్కిల్ గుండా ఎన్టీఆర్ సర్కిల్ నమీదుగా జూనియర్ కళాశాల మైదానం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించబడుతుందనీ తెలిపారు. ఈ సమావేశంలో తెదేపా పెనుకొండ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, తెదేపా పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ,,త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, రఘువీర చౌదరి, సాయి ప్రసాద్, షౌకత్, ద్వాక్రా రామాంజనేయులు, బిజెపి రామకృష్ణ, జనసేన శ్రీదేవి, ప్రభంజన్ స్వామి టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్పీలు, యానిమేటర్లు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### - ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

గుంతకల్లు, మార్చి 6 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న స్మశానవాటిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. స్మశాన సాధన జీపు జాత శుక్రవారం గుంతకల్లు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ సాంకేతిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు దళిత గిరిజనులకు స్మశానవాటికలు ఏర్పాటు చేయలేకపోవడం విడ్డూరమన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా కనీసం పూడ్చడానికి స్థలాలు లేకపోవడం బాధాకరమన్నారు. కుల వివక్షత అంటరానితనం బానిసత్వం నేటికీ కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో స్మశానవాటికలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ నమోదు చేసి కనీస వసతులు కల్పించాలన్నారు. స్మశానాలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించి చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జీపు జాతకు ఐఎఫ్‌టియు నాయకులు జిలాన్, రామదాసు, నెట్టికంటప్ప, నాగన్న, గోపాల్, ప్రదీప్, బాషా సంఘీభావం తెలిపారు.



మాట్లాడుతున్న సాకే హరి

## లేపాక్షి పిహెచ్‌సిలో గర్భవతులకు వైద్యపరీక్షలు

### -ఆలయ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో అన్నదానం



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, మార్చి 6 ప్రభాతవార్త

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి ఆలయ చైర్మన్, రమామణి చారిటబుల్ ట్రస్ట్‌నిర్వాహకులు కరణం రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన దాదాపు 65 మంది గర్భవతులకు డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ గర్భధారణ సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. వైద్య పరీక్షల అనంతరం గర్భవతులందరికీ రామానందన్ భోజన సదుపాయం కల్పించారు. సామాజిక బాధ్యతగా తమ ట్రస్ట్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్న ఎమ్మెల్యే బాలయ్య

### -ఏర్పాట్లపై ఎమ్మెల్యే పీఏలు డాక్టర్ సురేంద్ర, బాలాజీలు సమీక్ష

లేపాక్షి, మార్చి 6 ప్రభాతవార్త



ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన నియోజకవర్గంలోని మైనారిటీ సోదరుల పట్ల ఉన్న అభిమానాన్ని మరోసారి చాటుకుంటున్నారు. ప్రతిఏటా రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందును ఈ ఏడాది కూడా లేపాక్షిలో ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే బాలయ్య సూచన మేరకు ఆయన వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, వ్యక్తిగత కార్యదర్శి బాలాజీలు శుక్రవారం లేపాక్షిలోని జామియా మసీదును సందర్శించారు. ఈ సందర్భంగా మైనారిటీ మత పెద్దలతో కలసి ఇఫ్తార్ విందుకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టే మైనారిటీ సోదరులకు ఎటువంటి లోటు రాకుండా విందును ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ జయప్ప, మండల కన్వీనర్ అభిలాష్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, గోవిందు, నరసింహమూర్తి, ఎన్‌బీకే మూర్తి, డిష్ మంజు, నిజాముద్దీన్, బ్యాంకు నాగరాజు, విశ్వనాథ్, మైనారిటీ నాయకులు రఫీ, జాబిర్, అఫ్సర్, నూర్‌బాషా, షేక్షావలి, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సమాన హక్కుల సాధనతోనే... మహిళాభివృద్ధి

### - సూపర్‌వైజర్ రాధ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

గోరంట్ల, మార్చి 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్

ఐసిడిఎస్ సిడిపిఒ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు రెడ్డిచెరువుపల్లి గ్రామంలో సూపర్‌వైజర్ రాధ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతిఏడాది మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటామన్నారు. ఇందులో భాగంగా ఈఏడాది కూడా మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజంలో మహిళల పాత్రను గౌరవించడానికి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం థీమ్ మహిళలు బాలికల హక్కులు న్యాయం కోసం కార్యాచరణ. మిషన్ శక్తి కింద మార్చి 1 నుండి 20 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా టాపిక్ సురక్షిత మాతృత్వం మరియు పథకంపై అవగాహన కల్పించామన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన అనేది భారత ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు మరియు పాలు ఇచ్చే తల్లుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రారంభించిన పథకమన్నారు. ఈ పథకం ద్వారా మొదటి బిడ్డకు జన్మనిచ్చే గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. పథకం ముఖ్య ఉద్దేశ్యం గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించడం, గర్భధారణ సమయంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఈ పథకం కింద 5 వేల వరకు నగదు సహాయం అందుతుందన్నారు. ఇది మూడు విడతలుగా ఇవ్వబడుతుందన్నారు. మొదటి విడత గర్భధారణ నమోదు చేసినప్పుడు, రెండవ విడత కనీసం ఒక ప్రసవానికి ముందు ఆరోగ్య పరీక్షలు చేసినప్పుడు, మూడవ విడత బిడ్డ పుట్టిన తరువాత మరియు టీకాలు వేయించిన తరువాత ఈ పథకానికి అర్హులన్నారు. గర్భిణీ స్త్రీలు (ప్రధానంగా మొదటి బిడ్డకు) రెండవ బిడ్డ అమ్మాయి ఐతే 19 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగి కాకూడదన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేయాలంటే సమీప ఆంగన్‌వాడి కేంద్రం లేదా ఆశా వర్కర్ వద్ద నమోదు చేయాలన్నారు. అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, గర్భధారణ నమోదు పత్రం, మొబైల్ నెంబర్ అందచేయాలన్నారు. కావునా అర్హులైన గర్భవతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో అంగన్‌దాడి కార్యకర్త లింగమ్మ, ఆశ కార్యకర్త గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి డిప్యూటీ డిఈఓగా లక్ష్మన్న



బాధ్యతలు చేపట్టిన దృశ్యం

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త

విద్యాశాఖ గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా లక్ష్మన్న శుక్రవారం తన పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన మల్లారెడ్డి పదవీవిరమణ పొందారు. ఈ నేపథ్యంలో లక్ష్మన్న ఇన్‌చార్జ్ డిప్యూటీ డిఇఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ కోసం 36 గంటల దీక్షలు

### - వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బోయ సుంకప్ప

గుంతకల్లు, మార్చి 6 ప్రభాతవార్త

వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకై ఈనెల 8న స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కన 36 గంటల పాటు దీక్షలు చేపట్టనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ సుంకప్ప శుక్రవారం తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా వాల్మీకులు, ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు దీక్షకు సంఘీభావం తెలపాలని ఆయన కోరారు. జిల్లావ్యాప్తంగా వాల్మీకులు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఎంపీఈవోలను రెగ్యులర్ చేయండి

### -మండలిలో ప్రభుత్వాన్ని కోరిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



శాసన మండలిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త

వ్యవసాయశాఖలో పనిచేస్తున్నటువంటి ఎంపీఈవోలను రెగ్యూలర్ చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర శాసన మండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడారు. వ్యవసాయశాఖలో ఎంపీఈవోలు గత 11 సంవత్సరాలుగా చాలీచాలని జీతంతో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిని రెగ్యూలర్ చేయడమో లేక జీతాలు పెంచడమో చేయాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

డి.హిరెహాళ్ మార్చి 6 ప్రభాతవార్త



నూతన దంపతులతో వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు నాయకుల మలకన్న వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం రాయదుర్గం మండలం 74 ఉడేగోళం మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలో ఆ సంక్షేమ సేవా సమితి ఉప కోశాధికారి పైతోటరఘు, సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకుల గవిసిద్ద, వెంకటలక్ష్మిల ఆహ్వానం మేరకు పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు అఖిల, భానుప్రసాద్ లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీవివాహ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. ఈవివాహ కార్యక్రమంలో వాల్మీకిసంక్షేమ సేవ సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, శ్రీనివాసులు, హనుమంతు పాల్గొన్నారు.

## స్వీకరించిన 10వ తరగతి పరీక్ష ప్రశ్న పత్రాలు పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

బెళుగుప్ప, మార్చి 6 ప్రభాతవార్త



10వ తరగతి ప్రశ్న పత్రాలు స్టేషన్‌లో భద్ర పరుస్తున్న దృశ్యం

ఎస్ఎస్సి మార్చి 2026కు సంబంధించిన సెట్ వన్ ప్రశ్నపత్రాలను జిల్లా అధికారుల నుంచి స్వీకరించినట్లు చడం జరిగిందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. స్వీకరించిన ప్రశ్న పత్రాలను బెళుగుప్ప పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ సెంటర్ కస్టోడియన్‌లు అయిన బెళుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట ప్రసాద్, పాలవోయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సి.గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

## చిట్టి బుర్రలు.. పెద్ద ఆలోచనలు...

### - సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో సృజనాత్మకత...

### - ఎంఈఓ I గోవిందరాజులు ఎంఈఓ 2 హరికృష్ణ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున

బెళుగుప్ప, మార్చి 6 ప్రభాతవార్త



విద్యార్థులు ప్రదర్శిస్తున్న సైన్స్ ప్రాజెక్టులు



మాట్లాడుతున్న ఎంఈఓ-1 గోవిందరాజులు

విద్య వైజ్ఞానిక ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని ఎంఈఓ-1 గోవిందరాజులు, ఎంఈఓ-2 హరికృష్ణ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, శ్రీనివాస కరస్పాండెంట్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో సైన్స్ ఇన్నోవేషన్ విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ-1 గోవింద రాజులు, ఎంఈఓ 2 హరికృష్ణ, టీడీపీజిల్లానాయకుల మల్లికార్జున, శ్రీనివాస విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్నతో కలసి జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రయోగాత్మకంగా విద్యార్థులకు విద్యను బోధిస్తే కచ్చితంగా విద్యార్థుల్లో మెదడుకు ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. మనందరి నిత్యజీవితంలో సైన్స్ ముడిపడి ఉందన్నారు. ప్రతిఒక్కరూ శాస్త్రవేత్తలుగాఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఉపాధ్యాయ బృందంతో కలిసి ముఖ్య అతిథులను మెమెంటోలతో ఘనంగాసత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 గోవిందరాజులు ఎంఈఓ-2 హరికృష్ణ, టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున, శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, మైన్ స్కూల్ హెచ్ఎం లక్ష్మిపతి, అంబేద్కర్ కాలనీ స్కూల్ హెచ్ఎం నాగార్జున రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, శైలజ, నాగవేణి, మమత, ఎర్రి స్వామి, నవీనబాయి, మాలశ్రీ, శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

జాతీయ సైన్సు దినోత్సవం (ఫిబ్రవరి 28)ను పురస్కరించుకొని గురు, శుక్రవారం అనంతపురంలోని ఎస్.ఎస్. బి.ఎన్ డిగ్రీ కళాశాలలో సైన్స్ ఎక్స్‌పో కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.సరిత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని 50 శాస్త్రీయ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ శాస్త్ర రంగాలకు సంబంధించిన వినూత్న నమూనాలు, ప్రయోగాలను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సైన్స్ ఎక్స్‌పోకు న్యాయ నిర్ణేతలుగా డా.కె.చంద్రశేఖర రెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, కె.యస్. యన్.డిగ్రీ కళాశాల, అనంతపురం డా.ఎన్.ఏ.వి.ప్రసాద్, ప్రిన్సిపాల్, ఎస్.వి.డిగ్రీ కళాశాల, అనంతపురం డా.ఎం. మధుస్మిత, విశ్రాంత అధ్యాపకురాలు వ్యవహరించి విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో మొదటి బహుమతిని బాలచంద్ర టీం (వైర్ లెస్ పవర్ ట్రాన్స్మిషన్), రెండవ బహుమతిని ఉజ్మా టీం (కిచెన్ డిటెక్టివ్ కన్వేనియన్స్ ట్రాప్), అలాగే మూడవ బహుమతిని రిషిక టీం (బయోప్లాస్టిక్ డిగ్రేడేషన్ బై సాయిల్ మైక్రోఆర్గానిజమ్స్) గెలుచుకున్నారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించిన కళాశాల ప్రెసిడెంట్ పి.వి.రమణారెడ్డి, సెక్రటరీ డా.కె.నిర్మలమ్మ, జిసి మెంబర్స్ ఏ.ఎర్రిస్వామి, డా.యం.రవీంద్ర విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా కళాశాల సైన్స్ విభాగా దిపతులు డా.జి.సాయి రామలింగ రెడ్డి, డా.కె.పి. వెంకటేశ్వరరావు, డా.ఆర్.మాధవి, యం.సు ంంద్ర, సి.లలిత, బి.యోగేష్, కుమారి సుబహాన్ బీ వ్యవహరి ంచారు.. అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కళాశాల ప్రెసిడెంట్ పి.వి.రమణారెడ్డి, సెక్రటరీ కె.నిర్మలమ్మ, కరెస్పాండంట్ పి.యల్.యన్ రెడ్డి గార్లకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో శిబిరాన్ని రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సమన్వయంతో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చలపతి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. రక్తదాన శిబిరంలో విష్ణుప్రియ, మాధవి, పల్లవి, అరుణ, రుహినాజ్, ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఇండియన్ రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ శిబిరంలో పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ.. రక్తదాన శిబిరం నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే 18 సంవత్సరాల నిండినటువంటి వ్యక్తి రక్తదానంలో పాల్గొనవచ్చని రక్తదానం చేయడం వల్ల పాత రక్తం పోయి కొత్త రక్తం వస్తుందని, శరీరంలో కొవ్వు శాతం తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి 78 యూనిట్లు రక్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు విద్యార్థినీ విద్యార్థులకు, బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి గిరిధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్ర మాలు చేపట్టినప్పుడు చేయూతనివ్వాలని కోరుకున్నారు.

## ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత



అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, మార్చి 6 ప్రభాతవార్త

విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి క్షేత్రంలో జరుగుతున్న కుంభాభిషేక మహోత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి 3రోజులపాటు ఇంద్రకీలాద్రిపై నిర్వహించే కుంభా భిషేక మహోత్సవాల సందర్భంగా ఆమె దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలసి ఆలయానికి వెళ్లగా అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాను. వేద పండితులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం రూరల్ మండల క్లస్టర్ ఇన్ ఛార్జి రాగే మురళి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ నాయకులతో కలిసి భోజనం చేస్తూ వారితో సందడిగా గడిపారు.

## చేనేత సమస్యలు తీరేనా..!



మగ్గం నేస్తున్న చేనేత కార్మికురాలు



చేనేత కార్మికుడు మధురెడ్డి

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అన్ని పరిష్కరించి తమ సమస్యలు పరిష్కరించాలని మండల వ్యాప్తంగా చేనేత కార్మికులు ఎదురు చూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నేతన్న నేస్తం పథకం కింద చేనేత కార్మిక కుటుం బానికి ప్రతి సంవత్సరం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో 24వేలు రూపాయలు జమాచేసేవారని, 2019 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం కింద రూ.36వేలు ఇవ్వాలని, అదే విధంగా ప్రతి చేనేత కుటుంబానికి రూ. 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని కోరుతున్నారు. ముడి సరుకు ధరలు విపరీ తంగా పెరిగి కార్మికులకు కూలీ గిట్టుబాటు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారికి సబ్సిడిపై ముడి సరుకులు అందించాలని, చేనేత కార్మికులకు సంబ ంధించి వారి సమీప బ్యాంకులలో సబ్సిడిపై రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో 2014 సంవత్సరంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి టిడిపి ప్రభుత్వం ఆదరణ పథకం కింద చేనేత కార్మికులకు మగ్గాలు ఇవ్వడం జరిగిందని, మరోసారి ఆదరణ పథకాన్ని అమలు చేసి చేనేత కుటుంబాన్ని అమలు చేసి ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు.

**200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను వెంటనే అమలు చేస్తే భాగుంటుంది : చేనేత కార్మికురాలు మధురెడ్డి**

కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సం వత్సరాలు అవుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మామీ మేరకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తే చేనేత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనందించినట్లు అవుతుంది.

**ఆదరణ పథకం అమలు చేయండి : చేనేత కార్మికురాలు రమాదేవి**

గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆదరణ పథకం అమలు చేసి, మగ్గాలు కార్మికులకు ఉచితంగా అందజేశారు. మరోసారి ఆధరణ-2కింద అమలు చేసి మగ్గాలు ఉచితంగా ఇస్తే బాగుంటుంది.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



వివరాలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, మార్చి 6 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి గ్రామానికి చెందిన గోపాలమిత్రగా పని చేస్తున్న గొరవ శివయ్య ప్రమాద వశాత్తూ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శుక్రవారం అనంతపురం సర్వజన ఆస్పత్రిలోని మా ర్చురీ గదికి చేరుకుని గొరవ శివయ్య భౌతికాకాయాన్ని పరిశీలించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరా మర్శించారు. జరిగిన ఘటన గురించి శివయ్య సోదరుడు రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు మంచి సేవలందిస్తూ బాగా పేరు తెచ్చుకున్న శివయ్య ఇలా అకాలమరణం పొందడం బాధాకరమని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రకాష్ రెడ్డి వెంట మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, నాగిరెడ్డి, మినిగ నాగరాజు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## 15 లోపు ఇంటి పన్ను లు వసూలు చేయాలి
### : ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీవో



పంచాయతీ అభివృద్ధి అధికారితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

అనంతపురం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త:

ఈ నెల 15 వ తేది లోపు గ్రామాలలో ఇంటి పన్నులు చెల్లించన వారి ఇంటి వద్దకు వెళ్లి పన్ను వసూలు చేయాలనీ పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలియజేశారు. శుక్రవారం ఎంపీడీవో చాంబర్లో పంచాయతీ అభివృద్ధి అధికారితో పన్ను వసూళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఇంటి పన్నులు నీటి, ఇతర పన్నులు ఈ నెల 15 లోపు వసూలు చేయించాలని కమిషనర్, కలెక్టర్,డిపిఓ, దేశాలు ఇవ్వడం జరిగిందని వారి ఆదేశాల మేరకు గ్రామాలలో ఎవరైనా ఇంకా ఇంటి పన్ను నీటి పన్ను చెల్లించని వారు ఉంటే ఈ నెల 15 లో పు ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి 100 వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు సర్దార్ వలి, మల్లికార్జున, గోవిందరాజులు, పద్మావతి, హైమావతి, వర్ల శంకర్, మల్లికార్జున, సురేంద్ర, రాఘవేంద్ర, రఘురాం, రవళి, చరణ్ కుమార్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 8న 6 నుంచి 8వ తరగతులకు ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపబడుచున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 16 సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో (డా.బిఆర్.అంబేద్కర్ గురుకులం) 6, 10వ తరగతి వరకు జరగాల్సిన ప్రవేశ పరీక్ష ఆదివారం 8న జరుగునని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలు జిల్లా సమన్వయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 6, 7వ తరగతి విద్యార్థులకు ఉదయం 10:00 నుంచి 11:30 గంటల వరకు, 8,9,10 తరగతులకు 2:00 నుంచి 3:30గంటల వరకు జరుగునన్నారు. కావున పరీక్షా కేంద్రానికి విద్యార్థులు గంట ముందు చేరుకోవాలని తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ



ఉపాధి మామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

మండల పరిధిలో కూటమి ప్రభుత్వం హయాంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ అని చక్రాయుపేట టిడిపి నేత ఎద్దుల భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాయుపేట గ్రామంలో గ్రామస్తుల వినతి మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రూ.4లక్షలు ఉపాధిహామీ నిధులు విడుదల చేయడంతో మాజీ జడ్పిటిసి శాలిని, మాజీ టిడిపి మండల కన్వీనర్ చితంబర దొర సహకారంతో సిసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు టిడిపి నాయకుడు ఎద్దుల భాస్కర్‌రెడ్డి తెలిపారు.

## స్కూల్ అసిస్టెంట్లకు కోడింగ్ విధులు కేటాయించాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల జవాబు పత్రాల కోడింగ్ డీ కోడింగ్ విధులను స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించాలి. కోడింగ్ డీకోడింగ్ విధులు ప్రతి జిల్లాలోనూ స్కూల్ అసిస్టెంట్లను విధులకు తీసుకోవడం జరిగింది. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ జిల్లాలో ఒక్క స్కూల్ అసిస్టెంట్‌ను కూడా విధులకు ఆ విధులకు తీసుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. కావున అధికారులు ఈ విషయంపైన స్పందించి స్కూల్ అసిస్టెంట్లకు దామాషా ప్రకారం విధులను కేటాయించాలని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లె రాజశేఖర్ డిమాండ్ చేశారు.

## ద్వితీయ సంవత్సరం పరీక్షలను పర్యవేక్షించిన అధికారులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

జిల్లాలో నేడు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము విద్యార్థులకు జువాలజీ, ఎకనామిక్స్ పరీక్ష జరిగింది. ఈ రోజు పరీక్షలకు సెట్-1 ప్రశ్న పత్రాన్ని వాడటం జరిగిందని ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కన్వీనర్ యం .వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విద్యార్థులు 8136 గాను 7941 మంది హాజరు కాగా, 195 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1903 గాను 1873 మంది హాజరు కాగా 30 మంది గైర్హాజంయ్యారు. కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 03 పరీక్షాకేంద్రా లను, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి యస్.వి.యస్.గురవయ్య చెట్టి 04 పరీక్ష కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 6 పరీక్షాకేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 08 పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 11 పరీక్షాకేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలను సిసి కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు.

## అనంతపురంలో పోలీస్ ఓపెన్ హౌస్



ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అడిషనల్ ఎస్పీ

అనంతపురం క్రైమ్ మార్చి 6, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని షాదీఖానాలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు విద్యాసంస్థ లకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోలీస్ శాఖ తమ దైనందిన విధుల్లో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతిక సాధనాలు ప్రదర్శనలో ఉంచారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది ప్రతి ఆయుధ వినియోగం, పని విధానం, భద్రతా నియమాలు గురించి విద్యార్థులకు సందర్శకులకు వివరంగా తెలియజేశారు. పోలీసులు తమ విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాలు, సాంకేతిక పరికరాల గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ఏ సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి ప్రత్యేకతలు ఏమిటి అనే విషయాలను వివరించారు. ప్రదర్శనలో 22 రైఫిల్, .410 మస్కెట్, .303 రైఫిల్, 7.62 ఎం.ఎం, ఏకే47, 5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్, 9 ఎం.ఎం కార్బైన్, .38 రివాల్వర్, 9 ఎం.ఎం పిస్టల్, 9 ఎం.ఎం గ్లాక్, వి.ఎల్ పిస్టల్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, ఎల్.ఎం.జి, 51 ఎం.ఎం మోర్టార్, హెచ్.ఇ 36 గ్రనేడ్, యాంటీ రయట్ గన్స్, గ్యాస్ గన్ వంటి ఆయుధాలతో పాటు బాడీ ప్రొటెక్టర్లు, ఫైబర్ లాఠీలు, హెల్మెట్లు, స్టోన్ గార్డులు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు (హెవీ, మీడియం, లైట్) వంటి రక్షణ పరికరాలు కూడా ప్రదర్శించారు. అదేవిధంగా డే, నైట్ విజన్ బైనాక్యులర్లు, జి.పి.ఎస్ పరికరాలు, మెగాఫోన్లు, లెటర్ బాంబ్ డిటెక్టర్లు, డీఎస్ఎమ్‌డీ, హెచ్‌హెచ్‌ఎమ్‌డీ, ఎన్ఎల్‌జెడీ, నార్కో డిటెక్షన్ కిట్లు, బాంబ్ బ్లాంకెట్లు, బాంబ్ షీల్డ్‌లు, ఎక్స్‌ప్లోసివ్ డిటెక్టర్లు, యూవీ లైట్లు, క్లూస్ టీం ఉపయోగించే ఫుట్ ప్రింట్ లిఫ్టర్లు వంటి ఫోరెన్సిక్ పరికరాలను ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరికరాలుగా టెథర్డ్ డ్రోన్‌లు, డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, నెట్‌వర్క్ కెమెరాలు, సిమ్ బేస్డ్ కెమెరాలు, ఫిన్స్ (ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్), డీఎఫ్ఐడీ వంటి డిజిటల్ పరికరాలు కూడా విద్యార్థులకు చూపించారు. పోలీస్ డాగ్ స్క్వాడ్‌ను కూడా ప్రదర్శనలో ఉంచి వాటి పనితీరును వివరించారు. సైబర్ సురక్ష వాహనంపై వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి దుష్ప్రభావాలు సైబర్ నేరాల అడ్డుకట్ట కోసం ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో వీడియోలు చూపించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం, శక్తి బృందాల సేవలు గురించి తెలియజేశారు.

## ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను త్వరితగతిన పంపించాలి
### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 06 ప్రభాతవార్త జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాద నలను త్వరితగతిన పంపించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి జాతీయ రహదారులు, రైల్వే, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, తదితర అంశాలపై సంబంధిత ఆర్డీఓ లు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలా యింపులను పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వే, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పనులను వేగంగా చేపట్టాలని, వాటిల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్.హెచ్ పిడి తరుణ్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకును తొలగించిన అధికారులు



శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకును తొలగిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో వాటర్ ట్యాంకు శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో దాని సమీపంలో ఉన్న ప్రజలు భయభయంగా ఉంటుండంతో ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే పరి టాల సునీత దృష్టికి తీసుకొని పోవడంతో ఆమె వెంటనే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా శిథిలా వ్యవస్థకు చేరిన వాటర్ ట్యాంక్‌ను తొలగిం చాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడుకు, గ్రామ సర్పంచ్ అమ ర్నాథ్ రెడ్డికి, పంచాయతీ కార్యదర్శి నరేంద్రను ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్‌ను ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా తొలగించారు. గ్రామ ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా వాటర్ ట్యాంకును అధికారులు తొలగించడంతో ప్రజలందరూ అటు ఎమ్మెల్యే పరిటా ల సునీతకు, అధికారులకు కృత జ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## సింగనమల నియోజకవర్గ పరిశీలికుడి గా ఎల్ఎం మోహన్ రెడ్డి

అనంతపురం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త :

వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం సింగనమల నియోజకవర్గం పరిశీలకుడిగా కళ్యాణ్ దుర్గంకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు యల్ ఎం మోహన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎల్ఎం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గం పరిశీలికుడుగా నన్ను కొనసాగిస్తూ కేంద్ర కార్యాలయం ఉత్తరాలు జారీ చేయడం సంతోషంగా ఉందని నా మీద నమ్మకంతో వైఎస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అదేవిధంగా పార్టీ పెద్దలు సింగ నమల నియోజకవర్గ పరిశీలికుడిగా నియమించడం జరిగిందని వారి నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా సింగనమల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేసి నియోజ వర్గంలో మళ్లీ పార్టీ జెండాను రెపరెపలాడిస్తామన్నారు.

రాష్ట్ర పార్టీ పెద్దలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

## మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి..ఆర్‌డిఓ



సమీక్ష సమావేశంలో మాట్లడుతున్న ఆర్‌డిఓ కేశవనాయుడు

బుక్కరాయసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అనంతపురం ఆర్‌డిఓ కేశవనాయుడు పిలుపుని చ్చారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం లోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్‌డివో కేశవనాయుడు మాట్ల డుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం మండల కేంద్రంలోని శిద్దరాంపురం రోడ్డు సమీపంలో ఉన్న ఆర్‌డిటీ పాఠశాలలోని ఆడిటోరియం నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతి నిధులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఎంపీపీలు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు తోపాటు అన్నిశాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని సూసించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీడివో సాల్మా న్‌రాజ్, తాహాశీల్దార్ శ్రీధర్‌మూర్తి, వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎపివో సుజాత తోపాటు వివిధ శాఖల అధికారులు తదితిరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రావణీశ్రీ ని విమర్శించే స్థాయి సిపిఐ నాయకులకు లేదు
### మండల టిడిపి అధికార ప్రతినిధి ఓబులపతి

బుక్కరాయసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించే స్థాయి సిపిఐ నాయకులకు లేదని టిడిపి అధికార ప్రతినిధి ఓబులపతి అన్నారు. నియోజకవర్గంలో పర్యటించి సమస్యలను తెలుసుకొని మాట్లడితే మంచిది. కమ్యూనిస్టు పార్టీల పట్ల మాకు ఎప్పుడు గౌరవం ఉంది.

మీ లాంటి నాయకులు మాట్లడే తప్పుడు ఆలోచించి మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పై దృష్టి పెట్టి ప్రజలకు ఏమిచేయాలో నియో జకవర్గాని ఏవిధంగా అభివృద్ధిచేయాలో అనే ఆలోచనతో పనిచేస్తా ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో నియో జకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి తెలుసు కుంటే మంచిది, బుక్కరాయసముద్రం నుండి పప్పూరు వరకు బిటి రోడ్డు అది మీ గ్రామ సమీపంలోనే పోయింది. దండువారిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, గోకుల్ షెడ్లు నిర్మి స్తున్నాం అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయి. రైతుల సమస్యలగురించి పట్టించుకోవడంలేదన్నా వాటిలో వాస్తవం లేదు, బొప్పేపల్లి చెరువుకు 0.1 టీఎం సీ నీటి కేటాయింపుకు ప్రభుత్వం ద్వారా జీవో తీసుకొ చ్చారు దాదాపు 47 సంవత్సరాల కళ నెరవేర్చడం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎన్ని చెరువులకు నీటిని విడుదల చేసింది ప్రజలందరికి తెలుసన్నారు. నియోజకవర్గం లో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండ ముందస్తుగా చర్యలు చేపట్టారు .నియోజకవర్గం లో 105 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. స్థానిక సంస్థ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలా మాట్లడడం సరైయిందికాదన్నారు.

## ఆసుపత్రి భవనాలను నిర్మించాలి 'దిశా' సమావేశంలో ఎంపీపీ సునీత



దిశా సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో ఉన్న జనాభాకు అనుగుణంగా ఆసుపత్రి భవనాలు కట్టడం జరిగింది, ఇప్పుడు జనాభ పెరగడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు వసతులు లేక ఇబ్బందులు పడుచున్నారు. జనాభాకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించాలని అనంత పురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న డి.పి.ఆర్.సి సమావేశం భవనం నందు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన దిశా (జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న బుక్కరాయ సముద్రం ఎంపీపీ దాసరి సునీత చర్చించారు. ఈ సందర్భంగా వాటితో పాటు సమావేశంలో పలు వాఖలకు సంబందించిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనుల యందు అవ కతవ కలు జరగకుండ తగు చర్యలు తీసుకోవాలన్నా రు.108 సర్వీసులను, బాల్య వివాహాలు, ఆర్‌డిటీ సంస్థ యఫ్‌సిఆర్ తదితిర విషయాలపై చర్చించారు.

## పోలీస్ కుటుంబాలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



పోలీసులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ మార్చి 6, ప్రభాతవార్త

పోలీసు కుటుంబ సభ్యుల కోసం శుక్రవారం ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, ఆరోగ్య పరీక్షల శిబిరంను జిల్లా పోలీసు ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో చేపట్టారు. పోలీసులు తమ విధుల్లో నిత్యం బిజీగా ఉండడంతో ఆరోగ్య పరీక్షలకు సమయం కేటాయించలేని పరిస్థితులను గుర్తించిన జిల్లా ఎస్పీ జగదీష్ పోలీసు కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కల్పించాలనే ఉద్దే శంతో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యుల బృందం పాల్గొని పురుషులు, మహిళలకు విభిన్న రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పురుషులకు ఎక్స్‌రే, పీఎస్‌ఏ, యూఎస్‌జీ (అల్ట్రాసౌండ్), సీబీసీ వంటి పరీక్షలు నిర్వహించారు. మహిళలకు మామోగ్రఫీ, పాప్ స్మియర్, సీబీసీ వంటి పరీక్షలు చేసి క్యాన్సర్ ప్రారంభ దశలోనే గుర్తించేలా వైద్యులు అవగాహన కల్పించారు. వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందుకే తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ మధు, ట్రాఫిక్ సీఐ వెంకటేష్ నాయక్, సవేరా ఆసుపత్రికి చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా.మహబూబ్ బాషా, జనరల్ మెడిసిన్ వైద్యుడు ఆదిశేషు, ఏజీఎం ఇస్మాయిల్, మేనేజర్ హరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకున్నారు.

## అందరు కష్టపడి మంచి మార్కులు సాధించాలి



విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నార్పల, ఫిబ్రవరి 6: ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల నందు పదవతరగతి పరిక్షలు విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ సభ్యులు శివ నాయుడు ఆధ్వర్యంలో అట్టలు పెన్నులు దాదాపు 171 మంది విద్యార్థులకి శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శివ నాయు డు మాట్లాడుతూ అందరూ కష్టపడి మంచి మార్కులు సాధించాలని నార్పల కు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు మండల ంలోని స్కూల్ ఫస్ట్ రావాలని పిల్ల లకు ఆకాంక్షిం చారు. ఎవరైతే స్కూల్ ఫస్ట్ వస్తారో వారికి 5,116, బహుమతి ఇస్తానని ప్రోత్సహం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేష్, స్కూల్ కమిటీ చైర్మన్ ప్రకాష్ నాయుడు, కమిటీ సభ్యులు నరేంద్ర, రంగాపురం నాయుడు, ఎటుకూరి ప్రసాద్ నాయుడు, శ్రీరాములు, రాజు, ఉపాధ్యాయులు పిల్లలు తదితరు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

I, C. NANJAPPA (old name) S/o. Chintha Adinarayana Swamy, Residing at D.No. 6-5-517, Andhra Bank Colony, Ananthapuramu City & Dist, A.P, I have changed my Surname from C. NANJAPPA (old name) to **CHINTHA NANJAPPA** (new name). Hence forth my name will be called as **CHINTHA NANJAPPA** for all purposes S/o. Chintha Adinarayana Swamy.

04ATP06_04ATP06.qxd 06-03-2026 PM 10:40 Page 1



# అడవికి నిప్పు మనిషికి ముప్పు - ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తేజేశ్వర్‌రెడ్డి


ఎఫ్‌బిఓ తేజేశ్వర్‌రెడ్డి


ఎబిఓ రామ్మోహన్‌రెడ్డి


గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తగలబడుతున్న మాలకొండ

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త
కొందరు అవగాహన లేని వ్యక్తుల వల్ల అడవికి నిప్పు అంటిస్తే అది మనిషి మనుగడకే ముప్పుగా మారుతుందని ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్ తేజేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ రామ్మోహన్ పేర్కొన్నారు. జిల్లా ఫారెస్ట్ అధికారి టి.చక్రపాణి, ఎఫ్ఆర్ఓ శివరామ్ ఆదేశాల మేరకు శుక్రవారం వారు ప్రభాత వార్తతో మాట్లాడుతూ..వనాలు వన్య ప్రాణులు ప్రకృతి వరాలని తరతరా లుగా చెట్టును, వన్య ప్రాణులను పూజించుట మన ఆచారం అన్నారు. వృక్షో రక్షితి రక్షిత: అను నానుడి నేటికీ పూజనీయం, ఆచరణీయం. కావున అడవులను అందులో జీవించే జంతువులకు సంరక్షించుట మనందరి బాధ్యత. కరువు కాటకాలను వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాలంటే మనమందరం కలిసి ప్రస్తుతం ఉన్న అడవిని అగ్గిభారి నుంచి కాపాడు కొనుటకు అటవీ శాఖకు తోడ్పాటు అందించాలని వారు కోరారు. అడవులకు అగ్గిపెట్టుట వలన తరతరాలుగా పెరిగిన వృక్షజాతి కాలి బూడిద అవుతు ందని, పశు, పక్షాదులు, కీటకాలు, అరుదైన జంతువులు తమ ఉనికి కోల్పోతాయన్నారు. పశుపక్షాదులకు ఉపయోగపడే గడ్డి జాతులు అంతరించి, తినడానికి పనికి రాని జాతి గడ్డి వస్తుందన్నారు. పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, వేడి గాలుల తీవ్రత పెరిగి మనుషులప్రాణాల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు.
అడవిలోని జీవ జాతులు ఆవాసం కరువై సమీపంలోని పంట పొలాల్లోకి, గ్రామాల్లోకి వస్తాయన్నారు. అడవికి అగ్గిపడకుండా ఉంటే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, భూసారం, భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. అడవి జంతువులు లేదా వన్య ప్రాణులు పొలాలపైకి గ్రామాలలో దాడి చేయవు. పర్యవరణ కాలుష్యం తగ్గుతుంద, సమీప ప్రాంతాల లో వాతా వరణం చల్లగా ఉండి పంటలు భాగా పండి ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగు తుందన్నారు. అడవులలో నిప్పు రగిలించి వస్తువును తీసుకుని వెళ్ల కూడదని నిప్పు రగిలించుట, అగ్గిపెట్టెలు తీసుకుని పోవుట నిషేదించడం జరిగింద న్నారు. పశువులకు కొత్తగడ్డి వస్తుం దన్న అపోహతో ఉన్న గడ్డిని తగలబె ట్టరాదన్నారు. అడవిలో బీడీలు, చుట్ట లు, సిగరెట్లు తాగడం చేయరాదని, వన్య ప్రాణులు, గ్రామా ల్లోకి రాకూ డదని సమీప వ్యవసాయ క్షేత్రాలు, అడవికి అగ్గిపెట్టడం వల్ల చుట్టు పక్కలప్రా ంతాల్లో నివశించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అటవి మార్గంలో ప్రయాణించే సమయంలో అగ్గి రాజేయకుండా అగ్గి రాజేసే పదార్థాలు తీసుకుని వెళ్లకుండా ఉండాలన్నారు. అగ్గి కనిపించిన అటవి ప్రదేశ వివరాలు అటవి శాఖకు సమాచారం అందించి మంటలు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.

# కళ్యాణదుర్గం అభివృద్ధిలో కీలక అడుగులు వేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

## నగరవనం ప్రారంభోత్స వానికి ఉపముఖ్యమంత్రికి ఆహ్వానం

## జల జీవన మిషన్తో ఇంటింటికి కొళాయి, గ్రామీణ రహదారులకు మహర్దశ


రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మార్చి 6 ప్రభాతవార్త
కళ్యాణదుర్గం అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయని సూచించే విధంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా నగరవనం పార్కు ప్రారంభానికి ఆహ్వానం ఇవ్వ డంతో పాటు నియోజకవర్గానికి అవసరమైన మౌలిక వసతు లపై ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు.నగరవనం పార్కు ప్రారంభానికి ఆహ్వానం:కళ్యాణదుర్గం పట్టణ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న నగరవనం పార్కు త్వరలో ప్రారంభం కానుంది. పట్టణ ప్రజలకు విశ్రాంతి, వినోదానికి ఒక అందమైన పచ్చని ప్రదేశంగా ఈ పార్కు మారబోతోందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అధికారికంగా ఆహ్వానించారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అలాగే జలజీవన్ మిషన్ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో సమర్థ వంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అం శంపై ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఇప్ప టికీ కొన్ని గ్రామాలు కనీస రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామీణ రహదారుల నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల నిర్మా ణానికి నిధులు మంజూరు చేసి ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాను కూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులకు సూచనలు చేశారు. అభివృద్ధికి అండగా ఉంటానన్న ఉప ముఖ్య మంత్రి,: కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీరు, రహదారులు, పట్టణ అభివృద్ధి వంటి అంశాల్లో త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొత్తానికి, నగర వనం పా ర్కు ప్రారంభం, జలజీవన్ మిషన్ ద్వారా తాగు నీటి సరఫరా, గ్రామీణ రహదారుల నిర్మాణం వంటి అంశాలు అమలులోకి వస్తే కళ్యా ణదుర్గం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కంబదూరులో పర్యటించిన ట్రైనీ ఐపీఎస్ అధికారి

## జడ్పీ పాఠశాల విద్యార్థినీలకు పలు చట్టాల పట్ల అవగాహన కల్పించిన ట్రైనీ ఐపీఎస్

## ఎస్పై లోకేష్ జన్మదినం సందర్భంగా కంబదూరులో చలివేంద్రం ప్రారంభం


విద్యార్థినీలతో మాట్లాడుతున్న ట్రైన్ ఐపీఎస్ అధికారి అశ్విన్ మందీప్


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్న ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మందీప్

కంబదూరు,
మార్చి 6, ప్రభాతవార్త
కంబదూరు మండల కేంద్రంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విన్ మందీప్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు,ఐసిడిఎస్ సిబ్బందితో సమావేశమయ్యారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ సమాజంలో చట్టాల ప్రాము ఖ్యత, మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాల్సిన విషయాల గురించి ఆయన వివరించారు. అలాగే పలు చట్టాలపై విద్యార్థి నీలకు అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచిం చారు. ఎస్పై లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కంబదూరు చెక్ పోస్ట్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రైనీ ఐపీఎస్ అధికారి ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుమునుపు స్థానిక నాయకులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సీనియర్ నాయకులు ఎర్రి స్వామి ట్రైనీ ఐపీఎస్ అధికారి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కంబదూరులోని పురాతన కమల మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు . ఆలయ అర్చకులు అధికారులు ట్రైనీ ఐపీఎస్ కు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించారు.పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పై లోకేష్ కు ట్రైనీ ఐపీఎస్ అధికారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ నీలకంఠేశ్వర, ఎస్పై లోకేష్, సింగల్ విండో అధ్యక్షుడు బాబయ్య ఆలయ ధర్మకర్త హనుమంత రాయుడు, మాజీ ఉప సర్పంచ్ షఫీ , మారుతి,ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మజ , జడ్పీ పాఠశాల పిడీ లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

## పట్టణ, గ్రామీణ తాగునీటి సరఫరాలో ఎలాంటి సమస్య రాకూడదు - గ్రీవెన్స్ వస్తే 24 గంటల్లో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 06 ప్రభాతవార్త
జిల్లాలో తాగునీటి సరఫరాకి సంబంధించి వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వేసవి కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పరిషత్, డిపిఓ, డ్వామా, పబ్లిక్ హెల్త్, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే వేసవికి ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తరాదన్నారు. ఆంర్డబ్ల్యూఎస్, జిల్లా పరిషత్, డిపిఓ శాఖల పరిధిలో అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, ఆయా శాఖల వద్ద కార్యాచరణ ప్రణాళికలో అవసరమైన నిధులు సిద్ధంగా పెట్టుకొని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ, సత్యసాయి వాటర్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ ముగ్గురు కలిసి మాట్లాడాలని, వచ్చే వేసవి సమయంలో ఎంత తాగునీరు అవసరమవుతుందో చూసుకొని దాని ప్రకారం ప్రణాళిక రూపొందించాలని, ఇందులో ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు. పీఏబీఆర్ డ్యాంలో నీరు అవసరమైన మేరకు అందుబాటులో ఉందని అధికారులు తెలుపగా, వచ్చే మూడు నాలుగు నెలలకు ఎంత తాగునీరు అవసరం అవుతుంది అనేది వివరాలు సిద్ధంచేసి అందించాలన్నారు. తాగునీటి సరఫరాకి సంబంధించి ఆయా శాఖల పరిధిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు సాయంత్రం ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పరిషత్, డిపిఓలు మానిటర్ చేయాలన్నారు. తాగునీటి సరఫరాకి సంబంధించి గ్రీవెన్స్ వస్తే 24 గంటల్లో పరిష్కరించాలన్నారు. సమస్య 24 గంటలు మిం చి పరిష్కరించకుండా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి సరఫరాకి సంబంధించి ముందుగానే అవసరమైన బోర్వెల్స్ ఏర్పాటు, మరమ్మతులు చేపట్టాలన్నారు. అవసరమైతే జిల్లా మినరల్ ఫండ్ కింద నిధుల మంజూరు చేస్తామని, జిల్లాలో తాగునీటి అవసరాలకు సంబంధించి కార్యచరణ ప్రణాళిక ప్రభుత్వానికి పంపించాల న్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లాలో క్షేత్రస్థా యిలో నీటి వాడకం సరిగా చేయడం లేదని, వాటర్ కన్జర్వేషన్ పై దృష్టి పెట్టాలని, పట్టణాల్లో రైన్ వాటర్ హార్వె స్టింగ్ స్ట్రక్చర్లను ఎక్కువగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు జిల్లా వాటర్ కన్జర్వేషన్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీం భాష, పబ్లిక్ హెల్త్ జోనల్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ సూర్యనారాయణ, హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, సత్య సాయి వాటర్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నా కుమార్తె అనుమానాస్పద మరణంపై సమగ్ర విచారణ జరిపించండి

## - ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరిన డాక్టర్ దీపిక తండ్రి బత్తుల కోదండరామిరెడ్డి


ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందిస్తున్న బత్తుల కోదండ రామిరెడ్డి

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త
ఈనెల 5వ తేదీన విజయవాడ జీజీహెచ్‌లో తన చిన్నకుమార్తె డాక్టర్ బత్తుల దీపిక అనుమానాస్పద మరణంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని మృతురాలి తండ్రి, ఏపీ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల కోదండరామిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆయన ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు సమగ్ర వివరాలతో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాధిత తండ్రి బత్తుల కోదండరామిరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తన చిన్న కుమార్తె బత్తుల దీపిక తిరుపతిలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకొని ఒకేసారి ఎండీ ఎంట్రెన్స్ పరీక్ష రాసి విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో 2023లో అనస్తీషియా విభాగంలో ఎండీ మొదటి సంవత్సరంలో జాయిన్ అయిందన్నారు. పీజీ 3వ సంవత్సరం చదువుతున్న దీపిక ఫిబ్రవరి 5న తెల్లవారుజామున 1.30 గంటల వరకు విధుల్లో ఉందని 1.52 మరణించి ందని తమకు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం అందిందన్నారు. దీపికపై తమ కుటుంబం ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న ఉదయం 9 గంటలకు విజయవాడ జీజీహెచ్‌కు విధులకు వెళ్లిన దీపిక నైట్ డ్యూటీలో భాగంగా రాత్రి 8.30 గంటలకు అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులలో ఉంటే దీపిక మృతి చెందేది కాదన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ తన డ్యూటీను కూడా దీపికనే చేయమని ఆదేశించి నందువల్ల అధికారుల సూచనలు పాటించి డ్యూటీలోనే ప్రా ణాలు కోల్పోవడం నమ్మశక్యంగా లేదన్నారు. కేవలం 22 నిమిషాల వ్యవధిలో దీపికవద్ద ఎవ్వరూ లేకపో వడంతో ఆ సమయంలోఆపరేషన్ థియేటం్లో మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఫిబ్రవరి 5న మా చవరం పోలీస్ స్టేషన్‌లో దీపిక మరణంపై తాము పిర్యాదు చేయగా సాయంత్రం 7 గంటలకు పోస్టుమార్టం జరిగితే ఇంతవరకు పోస్టుమార్టం నివేదిక రాలేదన్నారు. ఉన్నతాధికారుల ముందస్తు పర్యవేక్షణ, అప్రమత్తత లేకపోవ డంతో దీపిక విధుల్లో అనుమానాస్పదంగా మృతి చెందిందన్నారు. తన కుమార్తె దీపిక మరణంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తన కుమార్తె మరణంపై 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రికు విన్నవించినట్లు బత్తుల కోదండరామిరెడ్డి వివరించారు.

# సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితా శుద్ధి కరణ పై కలెక్టర్ సమీక్ష


అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 06, ప్రభాతవార్త ప్రతినిధి
శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఏ. శ్యామ్ ప్రసాద్ శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా రిజిస్ట్రార్, అన్ని సబ్ రిజిస్ట్రార్లతో కలిసి సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఉన్న 22ఏ జాబితాను సమగ్రంగా పరిశీలించి, జాబితాలో ఉన్న భూములను సక్రమంగా పరిశీలించి ప్యూరిఫికేషన్ చేయాలని అధికారు లను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చట్టపరంగా నిషేధిత భూములు మాత్రమే జాబితాలో ఉండేలా చూసుకోవాలని, తప్పుగా చేరిన లేదా పాత సమాచారం ఆధారంగా ఉన్న నమోదులను గుర్తించి సరిచేయాలని సూచించా రు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేసి రెవె న్యూ రికార్డులు, భూసంబంధిత పత్రాలు మరియు ఫీల్డ్ స్థాయి సమాచారం ఆధారంగా జాబితాను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియను కాలపరిమితిలో పూర్తి చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. సెక్షన్ 22ఏ జాబితా ప్యూరిఫికేషన్ ద్వారా భూ వివాదాలు తగ్గి, ప్రజలకు భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని కలెక్టర్ గారు తెలిపారు. ఈ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డి సి), కె ఆర్ సి సి, జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు, సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్, క్లర్క్ లు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పరిశీలించిన కలెక్టర్

## ఇంటర్ పరీక్షా కేంద్రాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.. ఆర్జెడి


కొత్త చెరువులో ఇంటర్ పరీక్ష కేంద్రం ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్


అన్ని పరీక్షా కేంద్రాలును సీసీ కెమెరాలలో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ ,ఆర్జెడి

కొత్తచెరువు మార్చ్ 6 ప్రభాతవార్త
కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతుండగా జిల్లా కలెక్టర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐఈ ఓ కార్యాలయం నుంచి జిల్లాలోని వివిధ కళాశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలు లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పరిశీలించారు కలెక్టర్‌తో పాటు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సురేష్ బాబు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 42 పరీక్ష కేంద్రాల యందు శుక్రవారం పరీక్షలు జరిగాయి ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులకు జువాలజీ పేపర్ 2, ఎకనామిక్స్ పేపర్ 2 మరియు ఒకేషనల్ విద్యార్థులకు ఒకేషనల్ పేపర్ 3 పరీక్ష జరిగింది జనరల్ విద్యార్థులలో 5972 మంది విద్యార్థులకు గాను 5727 పంది విద్యార్థులు హాజరయ్యారు 245 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర య్యారు ఒకేషనల్ విద్యార్థుల్లో 1293 మంది గాను 1233 మంది విద్యార్థులు హాజరయ్యారు 60 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 305 మంది విద్యార్థులు గరిహాజ రయ్యా రనీ డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు.

# ప్రతిభలో తాడిపత్రే 'ఆదర్శ'ం


జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

తాడిపత్రి, మార్చి 6, ప్రభాతవార్తః
ఇటీవల ప్రకటించిన జాతీయ ప్రతిభా పురస్కార పథకం ఫలితాల్లో తాడిపత్రి ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి అందరికీ ఆదర్శ ంగా నిలిచారు. ఏకంగా 28 మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి ఎంపికై తమ ప్రత్యేకతను చాటుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి, రెండవ స్థానాలు కూడా కైవసం చేసుకొని నియోజకవర్గంలోనే కాదు జిల్లాలోని 25 ఆదర్శ పాఠశాలలకు కూడా తామే ఆదర్శమని నిరూపించారు. 28 మంది విద్యార్థులకు ఏటా రూ. 12 వేల వంతున నాలుగేళ్ల పాటు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందనుందని, ఇంత మంది విద్యార్థులు ఎంపికవడం తమ పాఠశాలకు గర్వకారణమని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు.ఇంతటి ప్రతిభ కనబరచిన విద్యార్థులను, తోడ్పడిన ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# క్షణికావేశం...! తీసింది నిండు ప్రాణం..!!

## విషం తాగిన తల్లీ కూతురు - చికిత్స పొందుతూ కుమార్తె మృతి



ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కూతురు హారతి


రోధిస్తున్న ఆమె తల్లి జయలక్ష్మి

అనంతపురం క్రైమ్ మార్చి 6, ప్రభాతవార్త
క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ప్రతి కుటుంబంలో సమస్యలు సర్వసాధారణం అయితే శాంతియుతంగా చర్చించుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలే కాని, ఇలా ప్రాణాలు మీదకు తెచ్చుకోవడం ఎంత ప్రమాదమో ఈ ఘటనను బట్టి తెలుస్తోంది.. తల్లి కూతురు మధ్య చెలరేగిన చిన్నపాటి మనస్పర్ధలు చివరకు కుమార్తె మృతి వరకు దారితీసాయి.. తల్లి కూతురు ఘర్షణ పడి క్షణికావేశంలో అప్పటికే తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును సేవించగా, అదే పురుగుల మందు సీసాను లాక్కొని పురుగుల మందును కుమార్తె హారతి సేవించి మృతి చెందింది. ఈ హృదయ విదారకమైన సంఘటన అనంతపురం నగరంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు ఉరవకొండ మండలం మైలారంపల్లి గ్రామానికి చెందిన జయలక్ష్మి కుమార్తె హారతి శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరంలో డిగ్రీ చదువుతూనే అనంతపురంలో లేడీస్ హాస్టల్ లో ఉంటూ ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. అయితే ఇటీవల నగరంలోని టీవీ టవర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించింది. విషయం తెలుసుకున్న తల్లి తరచూ మందలిస్తూ ఉండేది. బుద్ధిగా చదువుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని కుమార్తె హారతికి సూచించేది. ఈ వ్యవహారంలో తల్లికి మరింత దూరమైంది. తన మాట వినలేదని ఆక్రోషంతో కుమార్తెతో ఘర్షణ పడింది. కుమార్తె ససేమిరా ఒప్పుకోక పోవడంతో క్షణికావేశంలో ఆమె తల్లి జయలక్ష్మి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగింది. ఆమె చేతిలోని పురుగుల మందు సీసాను లాక్కొని కుమార్తె హారతి మిగిలిన పురుగుల మందు మొత్తం తాగేసింది. ఇద్దరూ అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు గమనించి వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవల కోసం హుటాహుటిన తరలించారు. అయితే కుమార్తె హారతి వైద్య సేవలు పొందుతూనే మృతి చెందింది. ఆమె తల్లి జయలక్ష్మి ఇంకా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ ఉంది. కుమార్తె మరణించిన విషయం తెలుసుకొని గుండెలవిసేలా రోధించింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసిన రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కనేకల్ మార్కెట్ యార్డ్‌కు నిధులు మంజూరు చేయండి

## రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు


మంత్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

కనేకల్ మార్చి 06 ప్రభాతవార్త
కణేకల్లు నందలి గత ప్రభుత్వ హయాములో నిలిచిపోయిన వ్యవసాయ మార్కెట్ యాడ్ గోదామునకు పూర్వవైభవము కొరకు కేంద్ర మార్కెట్ ఫండ్ నుండి 2.50 కోట్లు అదేవిధముగా రాయదుర్గం నోటిఫయిడ్ ఏరియాలోని మిర్చి, చింతపండు, శెనగలు మరియు కందులు మొదలగు వ్యవసాయ ఉత్పత్తులను కోల్డ్ స్టోరేజి నందు నిల్వవుంచుకొనుటకు రైతులు ఇబ్బందులకు గురికాకుండా .4 కోట్లతో కోల్డ్ స్టోరేజి నిర్మించుటకుగాను మార్కెటింగ్ శాఖ మాత్యులు గౌరవనీయులైన కింజరపు అచ్చెన్నాయుడుని రాయదుర్గం శాసన సభ్యులు, ప్రభుత్వవిప్ కలిసి సత్వరమే నిధులు మంజూరు చేయవల సినదిగా గౌరవ మంత్రివని కోరగా వారు వెంటనే సానుకూలముగా స్పందించి కణేకల్లు సబ్ మార్కెట్ యా ర్డునకు 2.50 కోట్లు, కోల్డ్ స్టోరేజి నిర్మాణమునకుగాను రూ. 4.00 కోట్లు వెంటనే నిధులు మంజూరు చేయుటకు హామి ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధ్యక్షులు హనుమంత రెడ్డి శాస నసభ్యులు కాల్వ శ్రీనివాసు లతో పాటు ఉన్నారు

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## - సీఎంను కోరిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇచ్చిన అర్జీని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త
శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు.
శుక్రవారం ఆమె రాష్ట్ర అసెంబ్లీలోని చంద్రబాబు నాయుడు కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ అర్జీలను ఆమె అందజేశారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలు అభివృద్ధి పనుల గురించి వినతిపత్రాలను సీఎం చంద్రబాబునాయుడుకి అందించి స్వయంగా ఎమ్మెల్యే వివరించగా సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.